అన్ని సేవలకు నిలయం సచివాలయం

● ఇంటి ముంగిటకే అన్ని రకాల సేవలు ● నూతన ఒరవడి సృష్టిస్తున్న సచివాలయాలు ● ఇంటికొచ్చి మరీ సమస్యలకు పరిష్కారం ● పెదనందిపాడులో అందిన సేవలు ఇలా..

పెదనందిపాడు: సరిగ్గా నాలుగేళ్ల క్రితం. అంటే ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కొలువుతీరక ముందు గ్రామీణ పరిస్థితులను, తీరిన తర్వాత సచివాలయ వ్యవస్థ శంకుస్థాపన అనంతరం పరిస్థితులను ఒక్కసారి భేరీజు వేసుకుంటే ఎంత మార్పు కనిస్తుందో. ఒక సంక్షేమ పథకం పొందాలంటే, ఒక ధృవీకరణ పత్రం కావవాలంటే, పనులన్నీ మానుకుని, గ్రామాన్ని వదిలి మండల కేంద్రంలో మకాం వేయాల్సిందే. రోజంతా అక్కడే కూర్చుకుని అధికారులు ఇప్పుడు కుదరదంటే.. మరుసుసటి రోజు అదే ప్రయాస పడాల్సిందే. ఇలా వారం, నెల, సంవత్సరం తిరిగిన పనులు జరగని పేద, మధ్యతరగతి ప్రజల బాధలెన్నో. మధ్యవర్తుల ద్వారా అధికారులకు ముట్టజెప్పనిదే అర్జీల ముందుకు కదలేవి కాదు. ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే.. గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల అనుగ్రహం లేనిదే సంక్షేమ పథకాలు వర్తించని దుర దృష్టకర పరిస్థితులు ఎదుర్కొనడం. ఇలాంటి దుర్భరస్థితిని దూరం చేసి, పరిపాలన వ్యవస్థలో సమూల మార్పులను తీసుకొచ్చారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. పరిపాలన వ్యవస్థను ప్రక్షాళన చేసి, పాలనను గ్రామీణ ప్రాంతాలకు చేర్చి, గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సాధ్యం చేసేందుకు ఆయన సంధించిన బ్రహ్మాస్త్రం గ్రామ, వార్డు సచివాలయం.వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థతో ఇంటికే ప్రభుత్వ సేవలు వచ్చి చేరుతున్నాయి. ఒక్క అవినీతి ఆరోపణ లేదు. గ్రామ దాటి సమయాన్ని వెచ్చించి, ప్రయాస పడాల్సిన పని అంతకంటే లేదు. ఇంటి వద్దనే ఉండి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అన్ని శాఖల సేవలను ప్రజలు పొందుతున్నారు. పెదనందిపాడు మండలంలోని 13 సచివాలయాల్లో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 26,274 మందికి లబ్ధి చేకూరుతోంది. అందులో ఇళ్ల స్థలాలు పొందిన నిరుపేదలు 553 మంది ఉన్నారు.


నాగులపాడు గ్రామ సచివాలయ భవనం

ప్రజల చెంతకే పాలన

రేషన్‌కార్డులు, ఆదాయ ధృవీకరణ పత్రాలు, రిజిస్ట్రేషన్, పెళ్లి ధృవీకరణ పత్రాలు, లైసెన్స్‌లు, పాన్‌కార్డులు, విద్యుత్ మీటర్లు, వైఎస్ఆర్ పింఛన్లు మంజూరు, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులు, అడంగల్, పట్టాదారు పాసు పుస్తకాలు, ఇలా ఏ సేవ పొందాలన్నా గ్రామ సచివాలయం ద్వారా అందిస్తున్నారు. ప్రజల మన్ననలు పొందుతున్నారు.

పెదనందిపాడులో పథకాల వారీగా లబ్ధిదారుల వివరాలు

గ్రామ సచివాలయాల సంఖ్య	: 13
వైఎస్సార్ పెన్షన్ కానుక	: 6,303
జగనన్న అమ్మ ఒడి	: 2,810
జగనన్న విద్యా దీవెన	: 1,086
జగనన్న వసతి దీవెన	: 853
వైఎస్ఆర్ వాహనమిత్ర	: 168
వైఎస్ఆర్ చేయూత	: 937
వైఎస్ఆర్ కాపునేస్తం	: 239
జగనన్న చెదోడు	: 119
వైఎస్ఆర్ నేతన్న నేస్తం	: 5
జగనన్న తోడు	: 100
వైఎస్ఆర్ బీమా	: 8
వైఎస్ఆర్ ఆసరా	: 2,933
వైఎస్ఆర్ సున్నా వడ్డీ	: 3,008
రైతు భరోసా	: 5,414
వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ	: 2,190
ఈబీసీ నేస్తం	: 101

కార్యాలయాల చుట్టూ తిరిగాల్సిన అవసరం లేదు



గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు పొందాలంటే ప్రభుత్వ కార్యాలయాలు, జన్మభూమి కమిటీ సభ్యుల ఇంటి చుట్టూ కాళ్లరిగేలా తిరిగాల్సి వచ్చింది. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత కార్యాలయాల చుట్టూ మేము తిరిగే పని లేకుండా, వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది మా ఇళ్ల చుట్టూ తిరిగి.. అర్హత ఉన్న వారికి అన్ని సంక్షేమ పథకాలకు వారే దరఖాస్తులు పెట్టించి, వర్తింపజేస్తున్నారు. సచివాలయ వ్యవస్థ వల్ల కులం, మతం, పార్టీ ప్రాధాన్యం లేకుండా ప్రభుత్వ సేవలు అందుతున్నాయి.

–వెలగా గంగాధరరావు, వరగాని గ్రామం.

పాలనలో ఊహించని మార్పులు



గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత పంచాయతీ కార్యాలయాల వ్యవస్థలో ఊహించని పెనుమార్పులు వచ్చాయని, లబ్ధిదారులు ఎవరూ కార్యాలయాలు వరకు రాకుండా సిబ్బంది వారి ఇళ్ల వద్దకే వెళ్లి సంక్షేమపథకాలు అందిస్తున్నారని, అర్హులైన వారందరికి వారి ఇళ్ల వద్దకే వెళ్లి సంక్షేమ ఫలాలను సచివాలయ సిబ్బంది ద్వారా అందిస్తున్నట్లు, లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం చూస్తుంటే తాము చేసిన శ్రమకు తగ్గ ఫలితం అందినట్లు ఉన్నదని, ఇందులో మమ్మల్ని భాగస్వాములుగా చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వరగాని గ్రామ పంచాయతీ కార్యదర్శి పి విన్సెంట్‌పాల్ ఆనందంగా తెలిజేశారు.

–పి.విన్సెంట్ పాల్, పంచాయతీ కార్యదర్శి, వరగాని

క్లుప్తంగా

108 కార్యాలయానికి టార్పాలిన్ పట్టల అందజేత



చేబ్రోలు: చేబ్రోలులో స్థానిక గ్రామ సచివాలయం ఎదురుగా ఉన్న పురాతన పెంకిటిల్లులో 108 సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత వర్షాలకు ఇల్లు ఉరుస్తుడటంతో సిబ్బంది విధులకు ఆటంకం ఏర్పడుతోంది. సిబ్బంది సమస్యను తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ మండలాధ్యక్షుడు గైరుబోయిన వెంకట సుబ్బయ్య రెండు టార్పాలిన్ పట్టలను సిబ్బందికి అందజేశారు. సిబ్బంది బి.జాషువా, వి.కిషోర్, కె.అనీల్ ఇందిర తదితరులు వెంకట సుబ్బయ్యను అభినందించారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన సాగు



గుంటూరు రూరల్: ప్రకృతి వ్యవసాయంతో నేల తల్లిని బాగుచేసుకోవటంతో పాటు ఆరోగ్యకరమైన పంటలను పండించుకోవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయం విభాగం డీపీఎం కె.రాజకుమారి తెలిపారు. శనివారం జొన్నలగడ్డ గ్రామంలో రైతు సాధికార సంస్థ, ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నవ ధాన్యాలను, వాటి సాగు విధానాలను రైతులకు వివరించారు. భూసార పరీక్షలు చేయించుకోవటం ద్వారా కలిగే లాభాలు, పరీక్షలు ఏవిధంగా చేయించుకోవాలో తెలిపారు. కార్యక్రమంలో రైతులు ఎ.శ్రీనివాసరెడ్డి, లక్ష్మణరావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రూరల్‌లో 'జగనన్న సురక్ష' శిబిరాలు ఇలా..

గుంటూరు రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాలను గుంటూరు రూరల్ మండలంలో జూలై 1వ నుంచి నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జె.శోభారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1న చల్లావారిపాలెం గ్రామంలో, 4న చిన్నపలకలూరు, 6న జొన్నలగడ్డ , 11న లాలుపురం, 13న మల్లవరం, 15 న ఓబులునాయుడు పాలెం, 18న తురకపాలెం, 20న వెంగళాయ పాలెం 1, 22న వెంగళాయపాలెం 2లో ఉదయం 9:30 గంటల నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రత్యేక బృందాల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

వైఎస్సార్ పశు బీమాను సద్వినియోగం చేసుకోవాలి

పెదకాకాని: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్సార్ పశు బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పెదకాకాని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. పశు బీమాలో 80 శాతం ప్రభుత్వం చెల్లిస్తుందని, తెల్లరేషన్ కార్డు కలిగిన రైతులు 20 శాతం ప్రీమియం చెల్లించాలన్నారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే మేలు జాతి గేదె, ఎద్దు, దున్నలకు రూ.30 వేలు, నాటు ఎద్దులకు, దున్నలకు ఒక్కొక్క దానికి రూ.15వేలు, గొర్రెలు, మేకలు, పందులకు ఒక్కొక్క దానికి రూ.6 వేలు పశు బీమా చెల్లించడం జరుగుతుందని, పశు పోషకులు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుబ్బారెడ్డి సూచించారు.

డ్రైవర్ పక్కనుండగానే ఆటో ఎత్తుకెళ్లారు..

గుంటూరు రూరల్: డ్రైవర్ పక్కనుండగానే ఆటోను దుండగలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితుడి వివరాల మేరకు.. పిడుగురాళ్లకు చెందిన బాలాజీ అనే డ్రైవర్ తన ఆటోను పొన్నూరుకు బాడుగకు తీసుకెళ్లి తిరిగి వస్తున్నాడు. బుడంపాడు వద్దకు వచ్చే సరికే అర్ధరాత్రి కావడం, నిద్ర రావడంతో ఎన్‌హైచ్ 16లో ఓ బ్రిడ్జి కింద ఆటోను నిలిపి, తాళాలు జేబులో వేసుకుని ఆటో పక్కనే నిద్రపోయాడు. ఇంతలో గుర్తుతెలియని వ్యక్తులు అతని జేబులో తాళాన్ని దొంగలించి, ఆటోతో సహా విజయవాడ వైపు పరారయ్యారు. ఆటో శబ్దానికి నిద్రలేచిన బాలాజీ వారి వెంటపడినా ఫలితం లేకపోవటంతో పోలీసులను ఆశ్రయించాడు. ఇటువంటి ఘటనలు ఎన్‌హెచ్ 16లో రాత్రిళ్లు జరుగుతూనే ఉన్నాయని, పోలీసుల గస్తీలను పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నేడు కవి సమ్మేళనం

పాత గుంటూరు: నవ్యాంధ్ర రచయితల సంఘం, డాక్టర్ పట్టాభి కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ సమావేశ మందిరంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తూములూరి రాజేంద్ర ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో రచయితలు పాల్గొనాలని కోరారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి 50 కుటుంబాల చేరిక

సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సుచరిత


పార్టీలోకి టీడీపీ నాయకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

కొమ్మూరు(కాకుమాను): కొమ్మూరుకు చెందిన టీడీపీ మండల నాయకుడు మండవ శింగయ్య తన అనుచరులతో శనివారం ప్రత్తిపాడు శాసన సభ్యురాలు మేకతోటి సుచరిత సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుచరిత పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి రాష్ట్రంలో అనేక మంది వైఎస్సార్ సీపీకి ఆకర్షితులవుతున్నారని తెలిపారు. వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ, ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం, సర్పంచ్ గేరా జ్యోతి, గేరా పున్నారావు పాల్గొన్నారు.

26న చెరువులో చేపల వేలం

గుంటూరు రూరల్: జొన్నలగడ్డ గ్రామంలోని చెరువులో బహిరంగ చేపల వేలం నిర్వహించనున్నట్లు గ్రామ కార్యదర్శి భూషణం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చెరువులో దక్షిణంవైపు భాగంలో చేపలు పట్టుకునేందుకు ఈ నెల 26న సోమవారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు పంచాయతీ కార్యాలయం పని వేళల్లో రూ.5 వేలు డిపాజిట్ చెల్లించి, పాల్గొనవచ్చని తెలిపారు.

సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుచరిత



కొమ్మూరు గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

కొమ్మూరు(కాకుమాను): ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసినట్లు ప్రత్తిపాడు శాసన సభ్యురాలు మేకతోటి సుచరిత అన్నారు. కొమ్మూరులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని శనివారం ఎమ్మెల్యే ఆమె ప్రారంభించారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత నాలుగేళ్లలో ఒక్క కొమ్మూరు గ్రామానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.23 కోట్లు, రూ.4.5 కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు సుచరిత తెలిపారు. గ్రామాలలో ఇన్ని అభివృద్ధి పనులు చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు కళ్లుండి కభోదుల్లా మాట్లాడడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్థానిక దేవాలయాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో 35 కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ, జెడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం, ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గేరా జ్యోతి, ఉప సర్పంచ్ షేక్ జిలేఖ, ఎస్సీసెల్ మండల కన్వీనర్ గేరా పున్నారావు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు వింతా రాఘవరెడ్డి, ప్రత్తిపాడు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మెరిగల రవిబాబు, మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్, మండల కో–ఆప్షన్ సభ్యులు షేక్ సుభాని(టీవి మెకానిక్), వక్ఫ్ బోర్డు జిల్లా డైరెక్టర్ పొన్నూరు షేక్ కరిముల్లా, మాజీ ఎంపీటీసీ ముజావర్ షేక్ లతీఫ్ అలీ, పంచాయతీ రాజ్ డీఈ రమేష్‌బాబు, తహసీల్దార్ జె.ప్రసాదరావు, ఎంపీడీఓ రామకృష్ణ, ఏఈ ఆనందరావు, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన వ్యక్తికి అభినందనలు

గుంటూరు రూరల్: నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆర్‌వీఆర్‌జేసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ పొందిన నల్లపాడు గ్రామానికి చెందిన కొమ్మెర శివకుమార్ ఎమ్మెల్యే మేకపాటి సుచరితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అతనిని ఎమ్మెల్యే అభినందించారు.

రూ.2 వేల నోట్లు తీసుకోరట!



ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెచ్‌పీ పెట్రోలు బంకులో రూ. 2 వేల నోటుపై నిషేధాజ్ఞలు విధించారు. బ్యాంకర్లు నోట్లు తీసుకోవడం లేదన్న కారణం చూపుతూ 'రూ. 2 వేల నోటు తీసుకోబడదు' అంటూ.. బంకులో బోర్డులు ఏర్పాటు శారు. పంపు మిషన్ల ఇలా పక్కనే పెద్ద అక్షరాలతో రాశారు. దీంతో వాహనదారులు కొందరు.. ఎందుకు రూ.2వేల నోటు తీసుకోరంటూ బంకు సిబ్బందితో గొడవపడుతున్నారు. బంకు ఇన్‌చార్జి మన్మదరావును వివరణ కోరగా బంకులోని సిబ్బంది ఎందుకు తీసుకోవడం లేదో తనకు తెలియదన్నారు. బోర్డులు పెట్టిన విషయం కూడా తన దృష్టికి రాలేదని చెప్పారు. ఇక నుంచి ఆ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటానన్నారు.

విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం


తోట్లపాలెం ప్రధాన రహదారిలో విద్యుత్ స్తంభాలకు వైర్లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

తోట్లపాలెం(చేబ్రోలు): తోట్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీకి స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రూ.9.25లక్షల నిధులు మంజూరు చేశారు. గ్రామంలో వివిధ చోట్ల 36 విద్యుత్ స్తంభాలు, రెండు చిన్న ట్రాన్స్‌ఫార్మర్లు, నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. విద్యుత్‌శాఖ సిబ్బంది నాలుగు రోజులుగా ముమ్మరంగా పనులు నిర్వహిస్తున్నారు. తోట్లపాలెం గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. పనులను ఎంపీటీసీ తిరువీధుల అంజనాదేవి, సచివాలయ కన్వీనర్ కె.ఆశాజ్యోతి, కె.అశోక్ కుమార్ పరిశీలించారు.

నిధుల కేటాయింపుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ఏపీ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ శర్మ



గుంటూరు రూరల్: టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని దేవాలయాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించిందో శ్వేత పత్రం విడుదల చేయగలరా..? అని లోకేష్‌ను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వైఎస్సార్ సీపీ బ్రాహ్మణ అధ్యయన కమిటీ సభ్యుడు కోనూరి సతీష్‌శర్మ సూటిగా ప్రశ్నించారు. శనివారం నగరం శివారులోని సమాఖ్య రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణులను రాజకీయంగా నిరాదరణకు గురిచేసింది తెలుగుదేశం పార్టీ కాదా అని ప్రశ్నించారు. పాదయాత్రలో భాగంగా తిరుపతి జిల్లా వెంకటగిరిలో జరిగిన రచ్చబండపై బ్రాహ్మణులతో నిర్వహించిన సమావేశంలో నారా లోకేష్ హామీలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. 1984 కరిణికాల వ్యవస్థ, 1987 మిరాశీ వంశపారంపర్య అర్చకత్వాన్ని రద్దు చేసింది తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాదా అని ప్రశ్నించారు. దీంతో వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. లక్షల ఎకరాల ఆలయాల మాన్యాలు తెలుగుదేశం ప్రభుత్వంలో అన్యాక్రాంతం అయ్యాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో గుర్తించి, అధికారంలోకి రాగానే దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చట్టం చేశారని గుర్తు చేశారు. వంశపారంపర్య అర్చకత్వానికి సీఎం అయిన 6 నెలల లోపే జీవో నంబర్ 439 విడుదల చేసి, వైఎస్ జగన్ రూల్స్ ఫ్రేమ్ చేశారని గుర్తు చేశారు. కనకదుర్గమ్మ దేవాలయానికి బడ్జెట్‌లో రూ.80 కోట్లు కేటాయించి, అభివృద్ధికి పాటుపడ్డారని గుర్తు చేశారు. టీడీపీని నమ్మే పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ్యం లేదనే విషయాలను లోకేష్ గుర్తుంచుకోవాలని కోనూరు సతీష్ శర్మ హితవు పలికారు.

అత్యవసరంగా డ్రెయిన్లు తీయించండి

పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసిన డీపీఓ కేశవరెడ్డి


కచ్చా డ్రెయిన్లపై సెక్రటరీకి ఆదేశాలు జారీచేస్తున్న డీపీఓ కేశవరెడ్డి

ప్రత్తిపాడు: హౌసింగ్ లే అవుట్‌లో అత్యవసరంగా కచ్చా డ్రెయిన్లు తీయించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్. కేశవరెడ్డి పంచాయతీ కార్యదర్శి జాన్‌పీరాకు ఆదేశాలు జారీచేశారు. ప్రత్తిపాడులోని జగనన్న హౌసింగ్ లే అవుట్‌ను శనివారం డీపీవో పరిశీలించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో కచ్చా డ్రెయిన్ లేక మురుగు ముందుకు వెళ్లపోవడంతో ఇబ్బందులు పడుతున్నామంటూ మహిళలు డీపీవో దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన డీపీవో వెంటనే కచ్చా డ్రెయిన్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కాలనీల్లో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలన్నారు. అప్పుడే మరింత మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు ముందుకు వస్తారని చెప్పారు. కాలనీలో కొలతలు తీసి ఇళ్ల హద్దులు నిర్ణయించాలని సర్వేయర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లుకు సూచించారు. వెంట హౌసింగ్ ఏఈ సురేష్ తదితరులున్నారు.

మహిళ ఆత్మహత్య

గుంటూరు రూరల్ : కుటుబ కలహాల నేపద్యంలో వివాహిత ఆత్మ హత్యకు పాలప్పడిన సంఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు ప్రకాశం జిల్లా ఉప్పలపాడుకు చెందిన లక్ష్మీప్రసన్నకు గౌతమ్‌తో వివాహం జరిగింది. ఈ నేపథ్యంలో కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. ఇరువురు గొడవ పడుతున్న నేపథ్యంలో ప్రసన్న మనస్థాపానికి గురై శనివారం రాత్రి ఆత్మ హత్యకు పాల్పడింది. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలికి చేరుకున్న నల్లపాడు పోలీసులు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మార్చురీకి తరలించామన్నారు. మృతురాలి బందువులకు సమాచారం అందించి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

టాప్ ప్రయారిటీగా 'జగనన్న సురక్ష'

జిల్లా పంచాయతీ అధికారి కేశవరెడ్డి


పాతమల్లాయపాలెంలో సర్వేను ఆకస్మికంగా తనికీ చేస్తున్న డీపీఓ కేశవరెడ్డి

పాతమల్లాయపాలెం(ప్రత్తిపాడు): జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం టాప్ ప్రయారిటీగా తీసుకుందని జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) ఆర్.కేశవరెడ్డి అన్నారు. జగనన్న సురక్ష సర్వే ప్రక్రియను శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వలంటీర్లు చేస్తున్న సర్వే విధానాన్ని పరిశీలించారు. వలంటీర్లుతో పాటు ఇంటింటికీ వెళ్లి ప్రజలు, లబ్ధిదారులతో మాట్లాడారు. డీపీఓ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ అభివృద్ధి ఫలాలతో పాటు ప్రజా సమస్యలకు సంతృప్తకర స్థాయిలో పరిష్కారాలు చూపడమే జగనన్న సురక్ష ప్రధాన ఉద్దేశమన్నారు. అందుకు అనుగుణంగా గ్రామస్థాయిలో వలంటీర్లు నుంచి గృహసారథులు, కార్యదర్శులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు అందరూ తమ విధులను బాధ్యతాయుతంగా ఎలాంటి అలసత్వం లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండలం మొత్తం రెండు టీంలుగా ఏర్పడి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నట్లు చెప్పారు. క్యాంప్‌లు మొదలయ్యే నాటికే వలంటీర్లు సర్వే పూర్తి చేసి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారు సచివాలయాల్లో జరిగే క్యాంప్‌లకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట కార్యదర్శి పి.నాగిరెడ్డి ఉన్నారు.

జరభద్రం.. బ్రదరూ..



సర్కారు కొలువంటే జీవితాంతం భరోసా అని భావిస్తారు. ఉద్యోగమంతా పూలబాటే కాబోలు అనుకుంటారు. ఇదంతా కొన్నిశాఖల్లో అయి ఉండవచ్చు. కానీ కొన్ని శాఖల్లో మాత్రం క్షణక్షణం ప్రమాదంతో ప్రయాణమే. ప్రాణాలతో చెలగాటమే. అలాంటి శాఖల్లో ముందు వరుసలో ఉండేది విద్యుత్‌శాఖ. ఆ శాఖలోని లైన్‌మెన్లు పడే బాధలు అన్నీఇన్నీ కావు. వాటిని తెలిపే ఒక చిత్రమే ఇది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు, వీస్తున్న ఈదురుగాలులకు ప్రత్తిపాడు మెయిన్‌రోడ్‌లో ఉన్న సర్వీసు వైర్లు ఒకదానికి ఒకటి ఆనుకుని మంటలు చెలరేగుతున్నాయి. దీంతో వైర్లు కలవకుండా ఉండేందుకు కర్రలు కట్టాల్సి వచ్చింది. శనివారం ఇదిగో ఇలా లైన్‌మెన్లు, జూనియర్ లైన్‌మెన్లు సాహసోపేతంగా విధులు నిర్వర్తించారు. నలుగురు లైన్‌మెన్లు కింద నిలబడి నిచ్చెనను పైకిలేపి పట్టుకోగా, ఒక జూనియర్ లైన్‌మెన్ ఇలా నిచ్చెనపై పైకి ఎక్కి వైర్లు కలవకుండా వెదురుకర్రలు కట్టారు.

–ప్రత్తిపాడు

అపార్ట్‌మెంట్ పై నుంచి పడి మహిళ మృతి

గుంటూరు ఈస్ట్: వివాహిత అపార్టుమెంటు 5వ అతంస్తు నుం– కిందపడి మృతిచెందిన ఘటనపై అరండలోపేట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. భారత్‌పేటలోని ఏలైట్ అపార్టుమెంటులో నివసిస్తున్న ఓ కుటుంబానికి చెందిన లక్ష్మీ ప్రసన్న(26) శనివారం రాత్రి అపార్టుమెంటు 5వ అంతస్తు నుంచి కిందపడి మృతి చెందింది. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్ళి విచారిస్తున్నారు.

అధ్యాపకులకు ముగిసిన శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులకు కళాశాల విద్య ఆధ్వర్యంలో సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈసందర్భంగా ఆంగ్ల మాధ్యమ బోధన పద్ధతులపై శిక్షణ పొందిన అధ్యాపకులకు ప్రభుత్వ మార్గదర్శకాలు, శిక్షణ కార్యక్రమ ఉద్దేశాన్ని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వి.కోటేశ్వరరావు వివరించారు. కో–ఆర్డినేటర్ కె.చంద్రశేఖరరావు, ఎన్ఆర్‌సీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, మాస్టర్‌ట్రైనర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు



పాత గుంటూరు: బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై రుద్ర కళాక్షేత్రం 9వ వార్షికోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంగీత, నృత్య అకాడమీ డైరెక్టర్ మేరిగ విజయలక్ష్మి, ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గాదె సుజాతమ్మ, ఆలయ అధ్యక్షులు సిహెచ్.మస్తానయ్య, డాక్టర్ మన్నవ రాధాకృష్ణ మూర్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాట్య సమ్మోహనం పేరున రుద్ర కళాక్షేత్రం, వివిధ రాష్ట్రాలకు చెందిన నాట్యాచార్యుల విద్యార్థులు కూచిపూడి నాట్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యులు డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం, డాక్టర్ మహంకాళి శ్రీనివాసరావు, నలవాగు బాలసుబ్రహ్మణ్యాచారి, డాక్టర్ వంగివరపు శారదాదేవి పాల్గొన్నారు.